# బాధిత కుటుంబానికి

# 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్**

మున్సిపల్ ప్లానింగ్ ప్రకారమే డ్రైనేజీ నిర్మించాలని సీపీఐ నాయకులు అన్నారు. శుక్రవారం సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పనుల్లో డ్రైనేజీ పనుల్లో నిన్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో గోడకూలి కార్మికుడు మరణించడం విషాదకరమైందని కూలీతోపాటు ఇద్దరు కార్మికులు గాయాల పాలు కావడం దురదృష్టకరమని కసిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ నగరంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న స్మార్ట్ సిటీ డ్రైనేజీ పనుల్లో పూర్తిగా నాణ్యత లోపించిందని మున్సిపల్ అధికారులు కమిషనర్ ఇంజనీర్లు పర్యవేక్షణ లేకుండా పోయిందని అధికారుల నిర్లక్ష్యమే ఒక నిండు ప్రాణం బలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో భాగంగా గంగారం అనే కూలి మరణించడం దురదృష్టకరమన్నారు.స్మార్ట్ సిటీ పనులు జరుగుతున్న ప్రాంతంలో మునిసిపల్ ఇంజనీర్లు ఉండాలని ఎక్కడ కూడా మున్సిపల్ అధికారులు లేకుండా ఇష్ట రాజ్యంగా స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్ పనులు చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని కమిషనర్, మేయర్ పనులపై పర్యవేక్షణ లేకపోవడం వల్ల కాంట్రాక్టర్ తనకు నచ్చినట్లు పనిచేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. తిరుమల నగర్ లో జరుగుతున్న పనులు మున్సిపల్ మాస్టర్ ప్లాన్ ప్రకారం జరగాలని గత కొన్ని రోజులుగా ప్లాన్ కాకుండా ఇతర చోటు నుండి డ్రైనేజీ వెళ్లేందుకు అధికార పార్టీ నాయకుల హస్తంతో ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇది సరికాదని మాస్టర్ ప్లాన్ ఏ విధంగా ఉంటే ఆ విధంగానే పనులు జరగాలని ఆయన పేర్కొన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు విచారణ జరిపి బాధ్యులైన అధికారులు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పీసీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మున్సిపల్ ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు సంఘటన స్థలాన్ని సందర్శించిన వారిలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు నాయకులు బండ ప్రమోద్ రెడ్డి సందీప్ రెడ్డి,సత్యం, రామ్ సింగ్,విజయ్, మనోజ్, సంజీవ్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

# కనీస వేతనం చెల్లించాలని ఆశా కార్యకర్తల ధర్నా

**మానకొండూర్, కెరటం న్యూస్**

ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ 26000/-చెల్లించాలని, ఆలోపు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా ఫిక్స్ వేతనం రూపం 10000 నిర్ణయం చేయాలని కోరుతూ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశా కార్యకర్తలు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం మండల వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ... గత 18 సంవత్సరాల నుండి ఆశ వర్కర్ గా పని చేస్తున్నామని ఇప్పటివరకు ప్రభుత్వం కార్మికులుగా గుర్తించలేదు, కనీస వేతనము నిర్ణయం చేయలేదన్నారు. కనీసం ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం, ఉద్యోగ భద్రత, ఎలాంటి బెనిఫిట్స్ ఆశాలకు కల్పించకుండా ప్రభుత్వము వెట్టి చాకిరీ చేయించుకుంటుందని ఆవేదన వ్యక్తంచేశారు. కంటి వెలుగు పనికి అదనంగా డబ్బులు ఇవ్వాలని, 2022 డిసెంబర్ 6 నుండి నిర్వహించిన లెప్రసీ సర్వేకు డబ్బులు చెల్లించాలని, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశాలకు పిక్సుడ్ వేతనం నిర్ణయం చేయాలి లేకపోతే ఫిబ్రవరి 16 చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆశా కార్యకర్తలు వెంకటలక్ష్మి, పద్మ, శారద, శ్వేత, లలిత, సరోజన, రాజేశ్వరి, అరుణ, భవాని, పద్మ, సుజాత, లక్ష్మి, రాజేశ్వరి, భాగ్య, పద్మ పాల్గొన్నారు.



తిమ్మాపూర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ఆశా కార్యకర్తలు

# భారత్ జోడో యాత్ర విజయవంతంపై సంబరాలు

**కరీంనగర్, కెరటం న్యూస్**

గత ఐదు నెలల క్రితం భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ గారు దేశ ఐక్యత కోసం అన్ని వర్గాల ప్రజలతో మమేకంగా ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన భారత్ జోడో యాత్ర గత సెప్టెంబర్ నెలలో కన్యాకుమారి లో మొదలై కాశ్మీర్ వరకు ఐదు నెలలుగా దేశ కాంగ్రెస్ నాయకులతో కార్యకర్తలతో 3570 కిలోమీటర్లు విజయవంతంగా కొనసాగించి కాశ్మీర్ లోని లాల్ చౌక్ లో భారత్ జోడో యాత్ర ముగింపు సభతో ముగించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో భారత్ జోడో యాత్ర విజయవంతంగా ప్రారంభమాయ్యి ఎటువంటి అడ్డంకులు లేకుండా ఈ యాత్ర కొనసాగాలని కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలో కమాన్ పూర్ గ్రామంలోని స్థానిక కిసాన్ మిత్ర మండలి ఆధ్వర్యంలో గత ఐదు నెలల క్రితం నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం అడెల్లి పోచమ్మ తల్లి కి మొక్కడం జరిగింది. ఈ క్రమంలో భారత్ జోడో యాత్ర విజయవంతంగా ముగిసినందుకు అడెల్లి పోచమ్మ తల్లికి ప్రత్యేక మొక్కులు అప్పగించడం జరిగింది.



మొక్కులు చెల్లించుకుంటున్న నాయకులు

# విద్యారంగాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న విద్యార్థి నాయకులు

**కరీంనగర్, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి సరైన నిధులు కేటాయించకపోవడాన్ని నిరాసిస్తూ.. ఈరోజు కరీంనగర్ కామాన్ చౌరస్తా వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా విద్యారంగాన్ని విస్మరించిందని ఈ బడ్జెట్ కేవలం పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రవేశపట్టిన ఎన్నికల బడ్జెట్ తప్ప విద్యార్థులకు యువకులకు ఈ బడ్జెట్ ద్వారా ఏమీ ప్రయోజనం లేదని బడ్జెట్లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలని కొఠారి కమిషన్ చెప్పిన మోడీ ప్రభుత్వం విద్యారంగం పట్ల చిన్న చూపు చూస్తూ కనీసం 5 శాతం నిధులు కూడా కేటాయించలేదని కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి బడ్జెట్ లో విద్యకు నిధులు తగ్గిస్తు కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతుందని డిజిటల్ విద్య,డిజిటల్ లైబ్రరీ ప్రాధాన్యత అంటున్న మోడీ ప్రభుత్వం పేద వారికి విద్యను దూరం చేసి విద్యను మొత్తం ప్రైవేటీకరణ చేసే కుట్ర చేస్తున్నదని ఈ బడ్జెట్ లో విద్యార్థుల సంబంధించిన స్టేషనరి వస్తువులపై జీఎస్టీ ఎత్తివేయడం కానీ ,కనీసం తగ్గించడం కానీ లేదని, ముఖ్యంగా తెలంగాణ విభజన హామీల్లో ఉన్న కరీంనగర్ లో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు లేదని జిల్లాలో సైనిక స్కూల్ ఏర్పాటు కే పరిమితం అయినదని , జిల్లాకో నవోదయ పాఠశాలల ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయల ఏర్పాటు , గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు ఈ బడ్జెట్ లో అయిన వస్తాయి అనుకుంటే ఈ బడ్జెట్ లో మొండి చేయి చూపించిందని ,యూనివర్సిటీ లను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్, విదేశీ యూనివర్సిటీలకు ప్రాధాన్యం ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఈ బడ్జెట్ పూర్తిగా విద్యార్థి వ్యతిరేక బడ్జెట్ అని తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల పట్ల తెలంగాణ విభజన హామీల్లో ఉన్న విద్యాసంస్థలను తెలంగాణ కి కేటాయించకుండా మోడీ ప్రభుత్వం కక్ష్య చూపిస్తుందనీ మోడీ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ మామిడిపల్లి హేమంత్, కేశబోయిన రాము యాదవ్, నునావత్ శ్రీనివాస్, సందీప్, చిన్న, రాజేష్, సాయి తదితరులు పాల్గొన్నారు..

# మన్నెంపల్లిలో "తుపాకుల గూడెం" యూనిట్ సందడి



గ్రామస్తులతో చిత్ర యూనిట్ సభ్యులు

**మానకొండూర్, కెరటం న్యూస్**

తుపాకుల గూడెం సినిమా హీరో మన్నెంపల్లి గ్రామంలో గురువారం సందడి చేశారు. గ్రామానికి చేరుకున్న యూనిట్ సభ్యులు హీరో శ్రీకాంత్ రాథోడ్, హీరోయిన్ జైత్రి మకన ఆక్టర్స్ సురంజిత్,శివం రెడ్డి గార్లకు మన్నెంపల్లి సర్పంచ్ మేడి అంజయ్య, ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఘనంగా స్వాగతం పలికి,శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. చిత్రం ప్రమోషన్ లో భాగంగా మన గ్రామానికి రావడం చాలా సంతోషమని, అలాగే ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకున్నారు. మన ఊరిలోని టాలెంట్ ఉన్న యువతకి ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వ హించిన ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ గారి కి చిత్రం యూనిట్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పార్నంది సం పత్,గుర్రం జగదీష్,రైతు బంధు అధ్యక్షులు నాం పల్లి శంకరయ్య,బూడిద వేణు కుమార్, రావుల శ్రీనివాస్, రాజ మొగిలి,దరిపెల్లి వేణు,గోల్లే సాయి, సంజయ్,గొల్ల గణేష్ పాల్గొన్నారు.